నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 3 డిసెంబర్ 2023
పేజీలు: 04



## ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట తప్పినందుకే కెసిఆర్ ఇంటికి..

2




# మార్పు కోరుకుంటున్న పాలకుర్తి ప్రజలు



- 81 శాతం పోలింగ్ నమోదు..
- 6గ్యారెంటీలతో కాంగ్రెస్ వైపు అందరి చూపు..
- విద్యావంతురాలు యశస్విని రెడ్డి
- గెలుపొందే అవకాశాలు ...
- ఎర్రబెల్లి ఓటమి చవిచూస్తారనే టాక్..

నెల రోజులుగా హెూరాహెూరీగా సాగిన ఎన్నికల సమరానికి నేటితో తెరపడిరది. అధికార పార్టీ అభ్యర్థి, తాజా మాజీ మంత్రి దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి మధ్య పోటీ కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించింది.ఈ ఎన్నికల్లో మొదటి నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని, ఆమె కోడలు యశస్విని రెడ్డిని అనేక కారణాలతో

- పాలకుర్తి,(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 30:

2








## అచ్చంపేటలో అధికార పీఠం

# ఎవరికి దక్కునో....

2

గత 15 రోజుల నుండి అచ్చంపేట నియోజకవర్గ రాజకీయాలు హాట్ హాట్ గా కొనసాగుతూ వచ్చాయి. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నెల 30వ. తేదీన ఓటింగ్ సరళి పెరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హైదరాబాదు, తదితర పట్టణాలలో ఉంటున్న ఓటర్లను సమయత్నం చేసుకొని ఓటు బ్యాంకు పెంచేందుకు స్వయంగా గ్రామీణ ప్రాంత ఓటర్లను పిలిపించుకొని ఓటు వేయించుకోవడం జరిగింది.

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్
చారకొండ వెంకటేష్, డిసెంబర్ 1:






- ఇరు వర్గాల నేతలు ఓటింగ్ కోసం ఎదురుచూపులు....
- ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తామంటూ గువ్వల ధీమా...
- వరుస ఓటమితో సానుభూతి పెరిగి విజయం ఖాయమంటూన్న వంశీకృష్ణ...
- అచ్చంపేటలో నువ్వా, నేనా అన్నట్టు ఉత్కంఠ రేపుతున్న ఎన్నికల వేడి
- ఆదివారంతో తేటతెల్లం అవుతున్న అచ్చంపేట రాజకీయాలు....

# మార్పు కోరుకుంటున్న పాలకుర్తి జనం

**- పాలకుర్తి,(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 30:** ఇబ్బందులకు గురి చేశాడనే ఆరోపణలను ఎదురుకున్నాడు ఎర్రబెల్లి దయాకర్‌రావు . పౌరసత్వం పేరుతో ఝాన్సీరెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుపుల్లవేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అత్త స్థానంలో ఎన్నికల బరిలోకి దిగిన కోడలు యశస్విని రెడ్డిని ఓడిరచేందుకు అనేక ప్రయత్నాలు చేసి విఫలమైనట్లు సమాచారం. ఆమె నామినేషన్ తిరస్కరణకు గురికానుందని, ఆమె స్థానంలో టీపీసీసీచీఫ్ రేవంత్ రెడ్డి సతీమణిని పాలకుర్తి నుంచి పోటీలో నిలబెట్టనున్నట్లు అసత్య ప్రచారం చేయించినట్లు తెలుస్తోంది. కానీ యశస్విని రెడ్డి పేరును ఖరారు చేయడంతో ఎర్రబెల్లి గొంతులో ఎలక్కాయ పడ్డట్టు అయినంది. పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి అనుమాండ్ల యశ్వసిరెడ్డి నామినేషన్ వేయనున్నట్లు అధిస్థానం ప్రకటించడంతో ఇన్ని రోజులు చెక్కర్లు కొట్టిన ప్రచారాలు తప్పుడు ప్రచారాలు అని ప్రజలకు అర్థమైంది.

**ఆరు గ్యారెంటీలు...అధిస్థానంపై వ్యతిరేకం...**

నెల రోజుల క్రితం ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ ఆరు గ్యారెంట్‌అను ప్రకటించడంతో ప్రజల్లో ఆలోచన, ఆశపెగరింది. ఎందుకంటే సోనియాగాంధీ మాటతప్పదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తానని చెప్పి ఇంచ్చింది. ఇప్పుడు ఈ ఆరు గ్యారెంటీలు తప్పకుండ అమలు చేస్తాదని, పేదలకు, మధ్యతరగి ప్రజలకు న్యాయం జరుగుతాదని విశ్వాసం,నమ్మకం ఉంది సోనియాగాంధీపై ఇక్కడి ప్రజలకు. మరో పక్కా పదేళ్ల నుండి బిఆర్ఎస్ సర్కారు అనేక పథకాలు ప్రకటించి అమలు చేయకపోవడం, రెండు సార్లు దయాకర్‌రావును గెలిపించిన తమ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని ప్రజలు బహటంగానే విమర్శలు చేయటం గమనర్హం.దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై, మంత్రిగా కొనసాగుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్ర వ్యతిరేకతను కనపరుస్తున్నారు ప్రజలు.అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా భయపడకుండా, ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన లొంగకుండా కీలక పాత్ర పోషించిన యశస్వినిరెడ్డి. నవంబర్ నెల 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు పట్టం కట్టడంతో ఈ సారి కూడ తన గెలుపు సునాయాసంగా ఉంటుందని ఊహించిన దయాకర్‌రావు ప్రచారంలో ఎక్కడకు వెళ్లిన ప్రజలు నిరసనలు తెలిపారు. ఇక పోలింగ్ తీరును గమనిస్తే దయన్నకు వ్యతిరేకంగా, యశస్వినిరెడ్డికి అనుకూల పవనాలు వీస్తున్నట్లు, అధిక ఓట్లు హస్తంకు పడినట్లు పలు పోలింగ్ కేంద్రాలలో ప్రజలు చర్చించుకోవడం గమనర్హం. పోరాటాల గడ్డ పేరున్న పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పుదిశలో అడుగులేసి ఓట్లు వేసినట్లు తెలుస్తోంది.ఎందుకంటే ఓటింగ్ సరళిని బట్టి చూస్తే అర్థమవుతోంది. పోలింగ్ మొదలు కాగానే సమయానికి చేరుకున్న ఓటర్లు సైలెంట్‌గా క్యూలో ఉండి తాము అనుకున్న విధంగా ఈసారి కొత్తవారికి అవకాశం కల్పించాలని ఓట్లు వేసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం, స్థానికంగా మంత్రి దయాకర్ రావుపై విసిగి వేసారిన పాలకుర్తి జనం తమ ఓటు తీర్పు ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క ఛాన్స్ ఇద్దామని ఫిక్స్ అయి వచ్చినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

**ఝాన్సీరెడ్డి కుటుంబంపై స్థానికుల భరోసా..**


మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్ని కుట్రలు చేసినా ఎన్నికల్లో చివరి వరకు నిలిచి ఝాన్సీరెడ్డి కుటుంబం ఈ ప్రాంత ప్రజలపై తమకున్న ప్రేమను మరోసారి చాటుకున్నారు. మొదటి నుంచి పోలింగ్ వరకు ఎర్రబెల్లి ఎన్నిఆటంకాలు కల్గించిన ప్రజలు మాత్రం ఝాన్సీరెడ్డి కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చినట్లు ఓటింగ్ సరళిని బట్టి అర్థమవుతోంది. అంతిమంగా యశస్వీరెడ్డి గెలుపొందనున్నట్లు తెలుస్తోంది. అయితే దాదాపుగా 30వేల ఓట్ల మెజారిటీతో ఎర్రబెల్లిపై యశస్వినిరెడ్డి గెలవబోతున్నట్లు ఎగ్జిట్ పోల్స్ తెలియజేస్తున్నాయి. ఏదిఏమైన యశస్వినిరెడ్డి గెలుపు ఖాయమని పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలు,విద్యావంతులు అనుకుంటున్నారు.

# అచ్చంపేటలో అధికార పీఠం ఎవరికి దక్కునో.....?

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్, డిసెంబర్ 1:**




గత 15 రోజుల నుండి అచ్చంపేట నియోజకవర్గ రాజకీయాలు హాట్ హాట్ గా కొనసాగుతూ వచ్చాయి. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నెల 30వ. తేదీన ఓటింగ్ సరళి పెరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హైదరాబాదు, తదితర పట్టణాలలో ఉంటున్న ఓటర్లను సమయత్నం చేసుకొని ఓటు బ్యాంకు పెంచేందుకు స్వయంగా గ్రామీణ ప్రాంత ఓటర్లను పిలిపించుకొని ఓటు వేయించుకోవడం జరిగింది. అచ్చంపేట నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికారంలో ఉండి ఎప్పటికప్పుడు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తూ ముందుకు వెళ్లారు. టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ముచ్చటగా మూడోసారి ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి విక్టరీ విజయం సాధించి గులాబీ జెండా ఎగరవేస్తామని గులాబీ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క వరుస



ఓటమిలతో నియోజకవర్గ ప్రజలకు దగ్గర ఉంటూ ఎక్కడ ఏ సమస్య వచ్చిన ప్రజల దగ్గరికి వెళ్లి అక్కడ జరిగిన సమస్యలను తెలుసుకుంటూ వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణకు నియోజకవర్గ ప్రజల సానుభూతి పెరిగి నన్ను ఆదరించి గుర్తుకు ఓటు వేసి అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా తో ఉన్నారు. ఇరువర్గాల పార్టీ నేతలు అచ్చంపేట గడ్డపై మేం గెలుస్తామంటే, మేమే గెలుస్తామని



ఎవరికి వారే ధీమా లో ఉన్నారు. ఈనెల మూడో తేదీన ఓట్ల లెక్కింపు ఉండడంతో ఎవరి అంచనాలకు తగ్గట్లుగా వాళ్లు మే%శీ% అంటూ మేమే గెలుస్తామంటూ అచ్చంపేటలో హాట్ వాటర్ గా రాజకీయ వేడి సరలి నెలకొంది. ఏది ఏమైనాప్పటికీ ఆదివారం రోజుతో అచ్చంపేట గడ్డ ఏ పార్టీ కి వస్తుందో మరో రోజు వేచి చూడవలసిందేనని మేధావులు అంటున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఎన్నికలు ఉత్కంఠంగా కొనసాగాయి. నియోజకవర్గ ప్రజలు ఏ పార్టీకి అధికార పీఠం కట్టబెడతారో ఇంకో రోజు వేచి చూడవలసిందేనని అంటున్నారు.



## ఎక్సైజ్ శాఖ అధికారుల కళ్ళుగప్పి జోరుగా

# నాటు సారా అక్రమ వ్యాపారాలు

**- అక్రమ వ్యాపారమే అన్నట్టుగా విచ్చలవిడిగా బెల్లం, గుడుంబా దందాలు**
**- ఎక్సైజ్ శాఖ చాకచక్యంగా అక్రమ వ్యాపారస్తులపై దాడులు చేస్తూ, కేసులు మోపుతూ....**
**- నాటు సారా బెల్లంతో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు**
**- ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణయ్య వెల్లడి..**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ నవంబర్ 2:** అచ్చంపేట నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ అధికారుల కళ్ళుగప్పి మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా అక్రమ నాటుసారా, బెల్లం వ్యాపారాలు విచ్చలవిడిగా పట్టణ ప్రాంతాలు, పెద్ద గ్రామాలకు నాటు సారాను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక నిఘాతో నాటుసారా, బెల్లం, పట్టిక నిల్వ ఉంచిన చోట్ల ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ, అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు ఆయా గ్రామాలలో అవగాహన సదస్సులు కల్పిస్తున్నారు. అక్రమ వ్యాపారస్తులు ఎక్సైజ్ శాఖ అధికారుల కళ్ళుగప్పి ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్స్ లపై బెల్లం, పట్టిక దందాలు జోరుగా కొనసాగిస్తున్నారు.


అధికారులు ఒకవేళ తమ వాహనాలు పట్టుకున్న ఎలాంటి భయం లేకుండా విచ్చలవిడిగా అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. యువత చెడు మార్గంలో వెళ్ళవద్దని పదేపదే ఎక్సైజ్ శాఖ అధికారులు చెప్పుకోస్తున్న వినకుండా అనతి కాలంలో కోటీశ్వరులు కావాలని దుర్బుద్ధితో అక్రమ వ్యాపారాలకు యువత ప్రోత్సహిస్తూ ముందుకు వెళు ‌న్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని ముఖ్యంగా యువతకు ఎక్సైజ్ శాఖ అధికారులు చెప్పుకొస్తున్న వారు పెడచెవిన పెట్టి కేసుల పాలు అవుతున్నారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం లోని గోదల్ గ్రామ సమీపం లో శనివారం రవి పై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ కృష్ణయ్య తెలిపారు. 24 లీటర్ల సారా, 50 కేజీల నల్ల బెల్లంతో పట్టుబడం జరిగిందని సిఐ తెలిపారు. రవి పై కేసు నమోదు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలరాజ్, సతీష్ కుమార్, సిబ్బంది నవీన్ లతోపాటు మరి కొంతమంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట తప్పినందుకే కెసిఆర్ ఇంటికి..

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 2** బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు 2018లో ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తానని మాట తప్పినందుకే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఘోరంగా ఓడిపోతుందని రాష్ట్ర ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కార్యదర్శి సంబు వెంకటరమణ విలేకరులతో జోష్యం తెలిపారు. ఆర్య వైశ్యులు ప్రజలతో పౌరులతో సత్సంబాలతో లావాదేవీలతో ఒక్కొక్క ఆర్యవైశ్యుడు వందల మందితో కలుపుగోలుతనం సంబంధాలు ఉంటాయని ఓటు సంపద ఉన్న ఆర్యవైశ్యులను ఇస్తానన్న కార్పొరేషన్ ఇవ్వలేనని కేసిఆర్ అన్నందుకే ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు అమరపాది లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట గా ప్రచారం చేశారని సంభు వెంకటరమణ,సత్యనారాయణ తెలిపారు. ఆర్యవైశు ్యలతో పెట్టుకున్న వాళ్లు అడుగంటి పోతారని ఇది గతంలో ఎన్నో అనుభవాలలో తేలిన విషయమని విలేకరుల సమావేశంలో తెలిపారు. అంకుటిత దీక్షతో ఆర్యవైశ్యులు బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తు గా ఓడించాలని వారు తెలిపారు. కాంగ్రెస్ ముఖ్యనేత రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరుపేద ఆర్యవైశ్యులకు ఉపాధి కల్పిస్తానని స్వచ్ఛందంగా హామీ ఇచ్చారని అందుకే ఆర్యవైశ్యులు యువకులు సైనికుల పనిచేసే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరు శ్రీనివాసులు, నీల కుమారస్వామి, బిళ్ళ కంటి రమేష్, జూలూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన అమ్రాబాద్ గడ్డను మర్చిపోను ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ

**పోలింగ్ అనంతరం గ్రామాలకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ ఘన స్వాగతం**



**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 2** పోలింగ్ అనంతరం అమ్రాబాద్ మండలాన్ని ప్రజలను పలకరించడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ కొన్ని గంటల్లో ఎమ్మెల్యే కాబోతున్నాడని గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. 15 సంవత్సరాల నుండి నిరీక్షణ నెరవేరబోడుతుందని గ్రామాల్లో సంబరాలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ గెలుపు బిఆర్ఎస్ కు కనువిప్పని ప్రజలు అనుకొనుచున్నారు. ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకే అన్నట్లు నేను రేపు ఎమ్మెల్యే అన్న ఎల్లుండి మంత్రి పదవి చేపట్టిన కన్నా తల్లిని ఉన్న ఊరును మర్చిపోను అని పుట్టిన అమ్రాబాద్ గడ్డను మర్చిపోను అని డాక్టర్ వంశీకృష్ణ గారు అన్నారు. ప్రజలందరూ సమన్వయంగా ఉండాలని కాంగ్రెస్ పాలనను అంతా సమృద్ధి గానే ఉంటుందని సమస్యలు లేకుండా ఉండాలని ఆయన సూచించారు.కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి సంబు వెంకటరమణ మండల కోఆప్షన్ నెంబర్ రహీం, ఎంపీటీసీ శ్రీనివాసులు, సత్యనారాయణ కొండపల్లి వెంకటయ్య తులసి నాయక్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ తీర్పు నేడే



- 49 ప్రాంతాల్లో మొత్తం 119 లెక్కింపు కేంద్రాలు
- 1,798 టేబుళ్లు.. 2,417 రౌండ్లలో ఓట్ల లెక్కింపు
- ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ ప్రారంభం
- 8:30 గంటలలోపు పోస్టల్, సర్వీస్ ఓట్ల లెక్కింపు
- తొలి ఫలితం భద్రాచలం.. చివరగా శేరిలింగంపల్లి!
- మధ్యాహ్నం ఒంటి గంటకు తొలి ఫలితం వచ్చే చాన్స్
- జూబ్లీహిల్స్‌లో అత్యధికంగా 26 రౌండ్లలో లెక్కింపు

హైదరాబాద్ డిసెంబర్ 2

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తీర్పునకు వేళ అయ్యింది. రాష్ట్రంలో మొత్తం 119 నియోజకవర్గాలకుగానూ ఆదివారం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానున్నది. దీనికోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఓట్ల లెక్కింపునకు 49 ప్రాంతాల్లో 119 కేంద్రాలను ఏర్పాటు చేయగా, 1,798 టేబుళ్లలో 2,417 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అతితక్కువ ఓటర్లు, తక్కువ పోలింగ్ కేంద్రాలున్న భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు తొలి ఫలితం వెల్లడయ్యే అవకాశం ఉన్నది. అత్యధిక పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ ఓటర్లున్న శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల ఫలితం ఆలస్యం అయ్యే చాన్స్ ఉన్నది. భద్రాచలంలో 13, అశ్వారావుపేటలో 14, చార్మినార్‌లో 15, ఆర్మూర్‌లో 16 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది.

కౌంటింగ్ ప్రారంభమైన మొదటి అరగంటలో పోస్టల్, సర్వీస్ ఓట్లను లెక్కిస్తారు. అనంతరం ఈవీఎంల ఓట్ల కౌంటింగ్ చేపడతారు. ఒక్కో రౌండ్ లెక్కింపు పూర్తికాగానే, ఫలితాన్ని ధ్రువీకరణ కోసం పంపుతారు. అనంతరం ఆర్వో ఆధ్వర్యంలో రౌండ్లవారీగా మీడియాకు ఫలితాలు ప్రకటిస్తారు. ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే సరిచేసేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలవద్ద టెక్నికల్ సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటుచేయడంతోపాటు అభ్యర్థులు, ఏజెంట్లు సహా పాస్‌లు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తారు. ఇతరుల ప్రవేశంపై నిషేధం విధించారు. అలాగే, అగ్గిపెట్టె, ఆయుధాలు, పేలుడు పదార్థాలను కౌంటింగ్ కేంద్రాల్లోకి నిషేధించారు. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లనూ నిషేధించారు.

ఒక్కో టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్ (గెజిటెడ్ ఆఫీసర్, లేక ఆ సమాన హోదాగల అధికారి), ఒక కౌంటింగ్ అసిస్టెంట్, కౌంటింగ్ సిబ్బంది, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు. బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం టేబుళ్ల వద్ద ఒక సహాయక రిటర్నింగ్ అధికారి, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్ (గెజిటెడ్ ఆఫీసర్, లేక ఆ సమాన హోదాగల అధికారి), ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు (గెజిటెడ్ ఆఫీసర్, లేక ఆ సమాన హోదాగల అధికారి), ఒక మైక్రో అబ్జర్వర్ చొప్పున నియమించారు. గతానికి భిన్నంగా ఈసారి పోస్టల్ బ్యాలెట్ల కోసం ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేశారు. 500 ఓట్లకు ఒకటి చొప్పున మొత్తం 131 టేబుళ్లను ఏర్పాటుచేశారు. ఈవీఎంల కౌంటింగ్ పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేయాలని నిర్ణయించారు. ఒకవేళ ఈవీఎంల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకుంటే, చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపును నిలిపివేసి, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును పూర్తిచేయాలని, ఆ తర్వాతే చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపు చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

జూబ్లీహిల్స్‌లో 26 రౌండ్లు, భద్రాచలంలో 13 రౌండ్లు మధ్యాహ్నం ఒంటిగంట వరకు తొలి ఫలితం రానుండగా, సాయంత్రానికి పూర్తిస్థాయిలో ఫలితాలు వెల్లడవుతాయని ఎన్నికల అధికారులు తెలిపారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి తదితర నియోజకవర్గాల్లో 28 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేశారు. మిగిలిన చోట్ల 14, 20 చొప్పున ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్‌లో అత్యధికంగా 26 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనుండగా, యాకుత్‌పురా, కరీంనగర్, ఇబ్రహీంపట్నం తదితర నియోజకవర్గాల్లో 25 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనున్నది. భద్రాచలం 13, అశ్వారావుపేటలో 14, చార్మినార్‌లో 15, ఆర్మూర్‌లో 16 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుంది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్‌కేంద్రాల్లో గత నెల 30న పోలింగ్ పూర్తికాగా, 119 నియోజకవర్గాల్లో 2,290 మంది అభ్యర్థులు తమ భవితవ్యం కోసం ఎదురుచూస్తున్నారు.

# నీటి విడుదల ఆపండి

**నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఏపీ దౌర్జన్యం..**
**కుడికాలువకు నీటి విడుదల అడ్డుకోండి**
**ఏపీ వైపు నుంచి బలగాలను రానివ్వని అధికారులు**
**తెలంగాణ రాష్ట్రం వైపు నుంచి సీఆర్పీఎఫ్ స్వాధీనం**
**6న తెలంగాణ, ఏపీ అధికారులతో కేంద్రం భేటీ**

హైదరాబాద్, డిసెంబర్ 2

నాగార్జున సాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించుకుపోవటాన్ని వెంటనే ఆపాలని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)ను డిమాండ్ చేసింది. ఈ మేరకు కేఆర్ఎంబీకి శనివారం లేఖ రాసింది. డ్యామ్‌పై యథాతథస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ ఆదేశించినా ఏపీ పాటించడం లేదని ఆరోపించింది. పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాలను డ్యామ్‌పై నుంచి ఉపసంహరించుకోలేదని తెలిపింది. ఇప్పటికీ కుడి కాలువ ద్వారా



నీటిని మళ్లిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేసింది. వెంటనే జోక్యం చేసుకొని నీటి తరలింపును ఆపాలని, డ్యామ్‌పై యథాతథస్థితిని కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ సర్కారు ఫిర్యాదుతో కేఆర్ఎంబీ బృందం నాగార్జునసాగర్ డ్యామ్‌ను శనివారం సాయంత్రం సందర్శించింది. ఎస్ఈ అశోక్‌కుమార్, ఈఈ రఘునాథ్ డ్యామ్‌పై నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. సాగర్ ఎడమ, కుడి కాలువలను తనిఖీ చేశారు. అనంతరం కుడికాలువ 5వ నంబర్ గేటును మూసివేయించారు. శనివారం రాత్రి వరకు 7వ నంబర్ గేటును కూడా మూసివేయాలని అక్కడి అధికారులకు సూచించారు.